జర్నలిస్ట్ నిఘా
కలం.. మా బలం..
: 252 కాకినాడ గురువారం 28 జూన్ 2018

# విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి వ్యవస్థాపకులుగా ఎదగాలి

## జెఎన్‌టియుకె ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.ఎస్.రామకృష్ణారావు



కాకినాడ రూరల్ (నిఘా విలేకరి): విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి వ్యవస్థాపకులుగా ఎదగాలని జెఎన్‌టియుకె ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.ఎస్.రామకృష్ణారావు పిలుపునిచ్చారు. జెఎన్‌టీయుకెలో బుధవారం 2016-17 విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభా అవార్డులను ఇన్‌ఛార్జి ఉపకులపతి చేతుల మీదుగా అందజేశారు. ఈ నేపథ్యంలో ప్రొ.ఎస్.రామకృష్ణారావు మాట్లాడుతూ జెఎన్‌టియుకెలో విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుటకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలపై దృష్టి సారించామని, నాణ్యమైన ఉన్నత విద్యనందించి విద్యార్థులను ఉద్యోగస్తులుగా కాక వ్యవస్థాపకులుగా తీర్చిదిద్దేందుకు పాఠ్య ప్రణాళికలో సమూల మార్పులు తీసుకువచ్చామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దార్శనికతకు అద్దం పట్టేలా అంతర్జాతీయ సవాళ్లను ధీటుగా ఎదుర్కొనుటకు విద్య, ఆరోగ్యం, ఉపాధి, ఉద్యోగావకాశాలను మెరుగుపర్చుటకు విశ్వవిద్యాలయం కృషి చేస్తుందని, దీని వలన విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాట వేయగలుగుతున్నామన్నారు. ఈ సందర్భంగా 2016-17 విద్యాసంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన యుజి కోర్సుల విద్యార్థులు 114మంది, పిజి కోర్సుల విద్యార్థులు 76మంది మొత్తం 190మందికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభా అవార్డులను అందజేశారు. అవార్డులకు ఎంపికైన విద్యార్థులకు ప్రశంసాపత్రం, బంగారు పతకంతో పాటు రూ.20వేలు డీడీను ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.ఎస్.రామకృష్ణారావు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.వివి.సుబ్బారావు, ఓఎస్‌డి ప్రొ.కెవి.రమణ, డిఏపి ప్రొ.సిహెచ్.సత్యనారాయణ, జెఎన్‌టియుకె మరియు అనుబంధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.